బలగం BALAGAM TV
BALAGAM TV DIGITAL NEWS PAPER | balagamtv100@gmail.com
హైదరాబాద్ శుక్రవారం 21 మార్చి 2025 | www.balagamtv.com | పేజీలు 4

## ఛాంపియన్లకు 58 కోట్ల క్యాష్ రివార్డు

- ప్రకటించిన బీసీసీఐ



**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

ఇటీవల జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీని భారత్ జట్టు గెలిచిన విషయం తెలిసిందే. ఈ మేరకు రోహిత్ సేనకు.. బీసీసీఐభారీ నగదు నజరానా ప్రకటించింది. ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడిన భారత క్రికెటర్లకు 58 కోట్ల క్యాష్ ప్రైజ్‌ను బీసీసీఐ ప్రకటించింది. క్యాష్ ప్రైజ్ అందుకునేవారిలో క్రికెటర్లతో పాటు కోచింగ్, సపోర్ట్ స్టాఫ్, సెలెక్షన్ కమిటీ సభ్యులు ఉంటారు. రోహిత్ శర్మ నేతృత్వంలో ఇండియన్ జట్టు.. పాక్ ఆతిథ్యం ఇచ్చిన ఛాంపియన్స్ ట్రోఫీలో డామినేట్ చేసినట్లు బీసీసీఐ తన ప్రకటనలో తెలిపింది.ఐసీసీ టైటిళ్లను వరుసగా గెలవడం ప్రత్యేకమైందని, అంతర్జాతీయ స్థాయిలో టీమిండియా అంకితభావానికి, ఉత్తమ ఆటతీరుకు క్యాష్ రివార్డు సంకేతమని బీసీసీఐ ప్రెసిడెంట్ రోజర్ బిన్నీ తెలిపారు. ప్రతి ఒక్కరి కష్టానికి నగదు నజరానా గుర్తింపు వంటిదన్నారు. 2025లో ఇది రెండో ఐసీసీ ట్రోఫీ అన్నారు. అండర్19 వుమెన్స్ వరల్డ్‌కప్ గెలిచినట్లు చెప్పారు.

# తెలంగాణ మోడల్ పరిపాలనే ధ్యేయం



- పేదోడు, పెద్దోడు తేడా లేదు.. ఇంటి నిర్మాణానికి బిల్డ్‌నౌలో దరఖాస్తు చేసుకోవలసిందే
- ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి
- నగరంలో ఇంటి నిర్మాణం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న ముగ్గురికి అనుమతి పత్రాల అందజేత

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

గత పదేళ్ల కాలంలో బాధ్యత లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఉత్పన్నమైన సమస్యలను తమ ప్రభుత్వం ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ ముందుకు వెళుతోందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చెప్పారు. సంక్షేమం, అభివృద్ధితో పాటు పారదర్శకమైన "తెలంగాణ మోడల్" పరిపాలన అందించడం తమ ధ్యేయమని స్పష్టం చేశారు. భవన నిర్మాణాలు, లేఅవుట్ల అనుమతుల మంజూరులో పూర్తి ఆన్‌లైన్‌లో సత్వర సేవలను అందించే విధంగా మున్సిపల్ వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన బిల్డ్‌నౌ (BuildNow) పోర్టల్‌ను రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. తర్వాత నగరంలో ఇంటి నిర్మాణం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న ముగ్గురికి ఈ సందర్భంగా అనుమతి పత్రాలను అందించడం ద్వారా బిల్డ్‌నౌ సేవలకు శ్రీకారం చుట్టారు.

అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ, పూర్తి పారదర్శకంగా సమాజంలో పెద్ద చిన్న అన్న తారతమ్యం లేకుండా అందరికీ సమాన, సత్వర సేవలు అందించాలన్న లక్ష్యంతో భవన నిర్మాణాలు, లేఅవుట్ల అనుమతులకు ఆన్‌లైన్ ద్వారా అందించాలన్న ఉద్దేశంతో ఈ పోర్టల్ తీసుకొచ్చినట్టు చెప్పారు. "గతంలో మాన్యువల్‌గా జరిగినప్పుడు అనేక అవకతవకలకు, అక్రమాలకు ఆస్కారం ఉండింది. కొందరు పెద్దవాళ్లకు ఆన్‌లైన్ విధానం అమలు చేయడం వల్ల కొంత బాధ ఉండొచ్చు. ఏదైనా ఒక సంస్కరణ తీసుకొచ్చినప్పుడు కచ్చితంగా కొందరికి ఇబ్బంది ఉంటది. ఇప్పుడు పేదోడు, పెద్దోడు అన్న తేడా లేదు. అందరూ పబ్లిక్ డొమైన్‌లో దరఖాస్తు చేసుకోవలసిందే. అనుమతుల కోసం బిల్డ్‌నౌలో అప్‌లోడ్ చేయాల్సిందే. పారదర్శకంగా ఉండాలన్న ఉద్దేశంతోనే ఈ యాప్ తీసుకొచ్చాం" అని వివరించారు.

## తొలి ఏడాదిలోనే 57,924 ఉద్యోగాలను భర్తీ చేశాం



- 922 మందికి కారుణ్య నియామక పత్రాల అందజేతలో సీఎం రేవంత్‌రెడ్డి

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

"దశాబ్ద కాలం అవకాశాల కోసం ఎదురుచూసిన మీ కల నెరవేరుతోంది. ఇదొక అనిర్వచనీయ సందర్భం. ఉద్యోగాల్లో చేరుతున్న మీ అందరికీ అభినందనలు.

మిగితా 2వ పేజీలో

## తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి పరిచయం చేయడానికే మిస్ వరల్డ్ పోటీలు

- మహిళా సాధికారతకు అద్దం పట్టే మిస్ వరల్డ్ పోటీలు
- మిస్ వరల్డ్ కార్యక్రమం మీడియా సమావేశంలో మంత్రి జూపల్లి



**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

రాష్ట్ర ఆదాయం పెంచి తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి పరిచయం చేయడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే మిస్ వరల్డ్ పోటీల ప్రధాన ఉద్దేశం అని పర్యాటక, సాంస్కృతికశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. మే నెలలో హైదరాబాద్ వేదికగా 72వ మిస్ వరల్డ్ పోటీలు జరగబోతున్నాయని తెలిపారు. అందాల పోటీని మహిళా సాధికారత కోణంలో చూడాలని మిస్ వరల్డ్ పోటీలపై ప్రతిపక్షాలు చేసే విమర్శలు పట్టించుకోవద్దని కోరారు. ప్రపంచ వ్యాప్తంగా 140 దేశాల నుంచి ఈ మిస్ వరల్డ్ పోటీలకు హాజరవుతున్నారని అంతర్జాతీయ మీడియా ఈ ఈవెంట్ కు వస్తుందన్నారు. తెలంగాణకు పెట్టుబడులు ఆకర్షించడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. టూరిజాన్ని అభివృద్ధి చేయడంలో భాగంగానే మిస్ వరల్డ్ పోటీలు నిర్వహిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు.

హైదరాబాద్ మిస్ వరల్డ్ 2025 పోటీలకు ఆతిథ్యమివ్వనుంది. మే 7 నుండి 31వ తేదీ వరకు జరగనున్న ఈ అంతర్జాతీయ అందాల పోటీల్లో సుమారు 140 దేశాలకు చెందిన అందాల భామలు పాల్గొనబోతున్నారు. తెలంగాణను అంతర్జాతీయంగా గుర్తింపును తెచ్చే ఈ వేదిక, రాష్ట్ర పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయనుంది. ఈ పోటీల సందర్భంగా, మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనే అందాల భామలు మే నెలలో తెలంగాణలోని పలు పర్యాటక ప్రాంతాలను సందర్శించనున్నారు. తెలంగాణ సంస్కృతి, వారసత్వ సంపద, అభివృద్ధిని వీరు ప్రపంచానికి తెలియజేయనున్నారు. అలాగే ఈ పోటీల నిర్వహణకు రేవంత్ ప్రభుత్వం రూ.250 కోట్ల రూపాయిలను కేటాయించింది..ఈ నేపథ్యంలో ఈ పోటీల ఏర్పాటు గురించి వివరించేందుకు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి జూపల్లితో పాటు టూరిజం శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్, మిస్ వరల్డ్ లిమిటెడ్ సీఈఓ జూలియా మోర్లీ, 2024 ప్రపంచ సుందరి క్రిస్టినా పిజ్కోవా, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి లు పాల్గొన్నారు..

హైదరాబాద్ మిస్ వరల్డ్ పోటీలు హైదరాబాద్‌లో నిర్వహించడం గర్వంగా ఉందన్నారు మంత్రి జూపల్లి కృష్ణారావు. ఇది మహిళా సాధికారతకు అద్దం పట్టే సంబరాలు అని, ప్రపంచ దేశాల నుంచి రాబోయే అతిథులకు తెలంగాణ సంస్కృతిని పరిచయం చేసేందుకు ఇదొక గొప్ప అవకాశం అని ఆయన వ్యాఖ్యానించారు. సంస్కృతి, సంప్రదాయాలకు తెలంగాణ నెలవని అన్నారు. "ఇది చరిత్రాత్మక కార్యక్రమం. కొత్త రాష్ట్రంలో కొత్త కార్యక్రమం జరుగుతోంది. మహిళల ఆత్మ సౌందర్యాన్ని సెలబ్రేట్ చేయడం మిస్ వరల్డ్ పోటీల ఉద్దేశం. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర గొప్పది. రాష్ట్రంలో అన్ని రంగాల వారికి ఎంతో ప్రాధాన్యత ఉంది. ప్రపంచానికి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆహారం, పర్యాటక అందాలను తెలియజేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయి. దక్షిణ కొరియాలో స్క్విడ్ గేమ్, బీటీఎస్ బ్యాండ్ లాంటివి ఆ దేశానికి ఎంతో ఉపయోగపడ్డాయి. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణకు పేరు ప్రఖ్యాతులతో పాటు ఆర్థికంగానూ వృద్ధి సాధిస్తుందని భావిస్తున్నాం. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, ప్రపంచస్థాయి పెట్టుబడులు ఆకర్షించేందుకు ఇది మంచి అవకాశం. రాష్ట్ర ఆదాయం కూడా పెరుగుతుంది. అందాల పోటీలను మహిళా సాధికారతకు ప్రతీకగా చూడాలి. ప్రభుత్వంపై విమర్శలకు, రాజకీయ కోణంలోనే మిస్ వరల్డ్ పోటీలను చూడటం సరికాదు. 140 దేశాల నుంచి పోటీదారులు వస్తారు. వారితో పాటు దేశవిదేశాలకు చెందిన వేల మంది చేరుకుంటారు. తెలంగాణ గురించి ప్రపంచానికి చెప్పేందుకు ఇది మంచి అవకాశం. ఈ వేదికతో రాష్ట్ర పర్యాటక రంగానికి రాబడి పెరుగుతుంది" అని జూపల్లి కృష్ణారావు అన్నారు.

## నీళ్ల మంత్రి నల్లగొండలోనే ఉన్నా చుక్కనీరు తేలేకపోవడం సిగ్గుచేటు



- బడ్జెట్ అంతా బోగస్.. కాంగ్రెస్‌తో కరువు వచ్చింది
- ఏప్రిల్ 27న వరంగల్ సభను విజయవంతం చేయాలి
- సూర్యాపేటలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

నీళ్ల మంత్రి నల్లగొండలోనే ఉన్నా చుక్కనీరు తేలేకపోవడం సిగ్గుచేటు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా పంటలు ఎండిపోవడానికి కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువే కారణం అన్నారు. కేసీఆర్ మీద ఉన్న గుడ్డి ద్వేషంతో మేడిగడ్డ చిన్న పర్రెను రిపేరు చేయించకుండా గోదావరి నీళ్లను ఆంధ్రకు వదిలేస్తున్నారని ఆరోపించారు. ఎస్ఎల్బీసీ ప్రమాదం జరిగితే ఒక మంత్రి పోయి చాపల కూర చేపించుకొని తిన్నాడు అని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమికి అసూయ, ద్వేషం, ఆశ కారణమైనట్లు ఓ సింగర్ చెప్పినట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మూడింటి వల్లే బీఆర్ఎస్ పార్టీ అనుకున్నన్ని సీట్లు సాధించలేకపోయిందని ఆ సింగర్ చెప్పారని కేటీఆర్ తెలిపారు. సూర్యాపేటలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

"ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మెడికల్ కాలేజీలు, దామరచర్ల విద్యుత్ ప్లాంట్, యాదాద్రి ఆలయంతో పాటు ఎన్నో ప్రాజెక్టులు నిర్మించాం కదా.. ఎందుకు ఓడిపోయామని ఓ సింగర్‌తో అంటే.. ఆయన ఇలా సమాధానం చెప్పారు. రామాయణంలో కట్టె, కొట్టె, తెచ్చె అన్నట్టు సింపుల్‌గా చెప్తా అని ఇలా చెప్పిండు.. బీఆర్ఎస్ ఎన్నికల్లో ఓడిపోవడానికి అసూయ, ద్వేషం, ఆశ పని చేశాయని చెప్పిండు. అసూయ అంటే అధికార పార్టీలోకి రాగానే ఎమ్మెల్యేలు కొత్త కారు, కొత్త ఇల్లు కట్టుకున్నాడని ప్రచారం చేశారు. ఇది వరకు అంగి లేకుండా తిరిగినట్టు ఇవాళ కొంత మంది నాయకులు కొత్త అంగి వేసుకున్నట్టు అసూయ పడ్డారు. మరో వైపు ద్వేషం..ఈ రాష్ట్రాన్ని కుటుంబం కోసం తెచ్చినట్టు..

మిగితా 2వ పేజీలో



## హరీష్‌రావుకు ఊరట

- హైకోర్టులో కేసు కొట్టివేత

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ డీసీపీ రాధాకిషన్ రావుకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఫోన్‌టాపింగ్ కేసులో ఎఫ్ఐఆర్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో ఫోన్ టాపింగ్ కేసు నమోదు అయ్యింది. రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు పోలీసులు. మాజీ మంత్రి హరీష్‌రావు, మాజీ డీసీప రాధాకిషన్ రావులను నిందితులుగా చేర్చారు. ఈ కేసులో ఇప్పటికే వాదనలు ముగియగా.. ఈరోజు హైకోర్టు తీర్పు వెలువరించింది. ఫోన్ ట్యాపింగ్ కేసును కొట్టివేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు అయిన విషయం తెలిసిందే. పంజాగుట్ట పీఎస్‌లో నమోదైన రెండో ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలంటూ తెలంగాణ హైకోర్టులో హరీష్ రావు, రాధాకిషన్‌రావు వేసిన పిటిషన్‌పై సుదీర్ఘంగా వాదనలు జరిగాయి. ఈ క్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదుపై పంజాగుట్ట పోలీసులు చేసిన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేస్తూ న్యాయస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఎఫ్ఐఆర్‌లో హరీష్‌రావుతో పాటు రాధాకిషన్‌రావును నిందితులుగా చేర్చారు. ఇప్పటికే ఇరు వాదనలు పూర్తవడంతో తీర్పును వెలువరించింది న్యాయస్థానం. ఇద్దరిపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ తెలంగాణ హైకోర్టు కీలక తీర్పును వెల్లడించింది. అధికారంలో ఉన్న సమయంలో తన ఫోన్‌ను ట్యాప్ చేసి.. తనను ఇబ్బందులకు గురిచేశారని.. వారి వల్ల తనకు ప్రాణహానీ ఉందంటూ రియల్‌ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ కొంతకాలం క్రితం మీడియాతో మాట్లాడారు. చక్రధర్ ఇచ్చిన సమాచారం, ఆయన ఇచ్చిన ఎవిడెన్స్‌ను ఆధారంగా చేసుకుని పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. కానీ అందులో సరైన ఆధారాలు లేవని హరీష్ రావు తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. హరీష్‌రావు, రాధాకిషన్ వాదనలతో ఏకభవించిన హైకోర్టు.. పంజాగుట్టలో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ తీర్పు ఇచ్చింది.

## బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్స్.. టాలీవుడ్ ప్రముఖులపై కేసులు



- మియాపూర్ పీఎస్‌లో 25 మందిపై కేసు నమోదు
- విచారణకు హాజరైన విష్ణుప్రియ

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

బెట్టింగ్ యాప్స్ కేసుపై తెలంగాణ పోలీసులు విచారణ ముమ్మరం చేశారు. పెద్ద చిన్న,సెలబ్రిటీ,నాన్ సెలబ్రిటీ, పొలిటికల్,నాన్ పొలిటికల్ ఇలా ఎవరినీ వదలడం లేదు.ఈ కేసులో ఇప్పటి వరకు 25 మంది సెలబ్రిటీలపై కేసులు నమోదు చేశారు. దగ్గుబాటి రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి, ప్రణీత, నీతూ అగర్వాల్‌పై తాజాగా కేసు నమోదు చేశారు. శ్యామల, శ్రీముఖి, రీతూ చౌదరి, విష్ణుప్రియ, వర్షిణి, అనన్య నాగళ్ల, సిరి హనుమంతు, వసంతికృష్ణన్,శోభాశెట్టి, అమృత చౌదరి, నాయని పావని, నేహా పఠాన్, పద్మావతి, పండు, ఇమ్రాన్‌ఖాన్, హర్షసాయి, బయ్యా సన్నీ యాదవ్, టేస్టీ తేజ, బండారు సుప్రీతపై కేసు పెట్టారు. మియాపూర్ వాసి ఫిర్యాదు మేరకు పోలీసులు చర్యలు చేపట్టారు.

ఈ క్రమంలో యాంకర్ విష్ణు ప్రియ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. గతంలో విష్ణు ప్రియ బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిందని గుర్తించిన పంజాగుట్ట పోలీసులు ఆ దిశగా ప్రశ్నించారు అని తెలుస్తోంది. అయితే పోలీసుల విచారణలో విష్ణు ప్రియ సంచలన విషయాలను వెల్లడించినట్లు తెలుస్తోంది. నాలుగు గంటలకు పైగా జరిగిన విచారణలో తాను చేసిన బెట్టింగ్ ప్రమోషన్ యాప్స్ జాబితాను అందజేసినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా విష్ణుప్రియ మొబైల్‌ను పంజాగుట్ట పోలీసులు సీజ్ చేసినట్లు తెలుస్తోంది.

యాంకర్ విష్ణు ప్రియకు హైదరాబాద్ పంజాగుట్ట పోలీసులు నోటీసులు జారీ చేయగా ఆమె గురువారం తన అడ్వకేట్‌తో కలిసి పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. నాలుగు గంటలకు పైగా జరిగిన విచారణలో ఆమె

మిగితా 2వ పేజీలో

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

- 30 మంది నక్సల్స్ మృతి



**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

ఛత్తీస్ గఢ్ లో జరిగిన రెండు వేర్వేరు ఎన్ కౌంటర్లతో 30 మంది మావోయిస్టులు మృతి చెందారు. బీజాపూర్‌లో 26మంది, కాంకెర్ ప్రాంతంలో నలుగురు మావోయిస్టులు మరణించినట్లు అధికారులు తెలిపారు. ఈ ఎదురుకాల్పుల్లో జిల్లా రిజర్వ్ గార్డ్‌కు చెందిన ఒక జవాను అమరుడైనట్లు పేర్కొన్నారు.

బీజాపూర్ జిల్లా గంగలూరు ప్రాంతంలో పెద్దఎత్తున మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో భద్రతా బలగాలు అడవుల్లో కూంబింగ్ నిర్వహించాయి. ఈ క్రమంలో భద్రతా దళాలకు ఎదురపడిన మావోయిస్టులు కాల్పులకు తెగబడగా వారిపై భద్రతా బలగాలు ఎదురుకాల్పులు జరిపాయని అధికారులు తెలిపారు. ఎన్ కౌంటర్ ఘటనా స్థలంలో 26 మంది నక్సల్స్ మృతదేహాలతో పాటు తుపాకులు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. క, ఇదే సమయంలో కాంకెర్ జిల్లాలోనూఎన్‌కౌంటర్ జరిగింది. ఇక్కడ డీఆర్‌జీ, బీఎస్ఎఫ్ సిబ్బంది సంయుక్తంగా జరిపిన ఆపరేషన్‌లో నలుగురు మావోయిస్టులు హతమయ్యారు. రెండు జిల్లాల్లోనూ ప్రస్తుతం యాంటీ–నక్సల్స్ ఆపరేషన్ కొనసాగుతోందని అధికారులు తెలిపారు. మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం.

ఈ ఎన్ కౌంటర్ పై హోంశాఖ మంత్రి అమిత్ షా కూడా ట్వీట్ చేశారు. ఈ రోజు మన సైనికులు 'నక్సల్–ఫ్రీ ఇండియా క్యాంపెయిన్' దిశగా మరో పెద్ద విజయాన్ని సాధించారని పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, కాంకేర్‌లలో భద్రతా దళాలు

మిగితా 2వ పేజీలో

## టీ షర్టులతో పార్లమెంట్‌కు తమిళనాడు ఎంపీలు

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

తమిళనాడు ఎంపీలు టీ షర్టులు ధరించి పార్లమెంటుకు వచ్చారు. వారు ధరించిన టీ షర్టులపై "న్యాయమైన డీలిమిటేషన్.. తమిళనాడు పోరాడుతుంది.. తమిళనాడు గెలుస్తుంది" అనే నినాదం ఉంది. ఆ నినాదాలున్న టీషర్టులతో వారు సభల్లో ఉంటే కార్యకలాపాలు కొనసాగవని, వాటిని తొలగిస్తేనే సభ నిర్వహిస్తామని లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ ఛైర్మెన్ సభలు వాయిదా వేశారు. గురువారం ఉభయ సభలకు చెందిన డీఎంకే ఎంపీలు డీలిమిటేషన్ అంశంపై నినాదం రాసి ఉన్న టీ–షర్టులు ధరించి పార్లమెంటుకు హాజరై, నిరసన వ్యక్తం చేశారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అభ్యంతరం తెలిపారు. కొంతమంది సభ్యులు సభా మర్యాదలు, నియమాలను ఉల్లంఘిస్తున్నారన్నారు. సభా సభ్యుల ప్రవర్తనకు సంబంధించి 349వ నియమాన్ని ఎత్తిచూపారు. టీ–షర్టులు మార్చిన తర్వాతే కార్యకలాపాలు ప్రారంభిస్తానని స్పీకర్ ఓం బిర్లా స్పష్టం చేస్తూ మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. సభ తిరిగి ప్రారంభమైనప్పుడూ వారు టీ–షర్టులతోనే సభకు వచ్చారు. మధ్యాహ్నం 2 గంటల వరకు మళ్లీ వాయిదా వేశారు. అనంతరం ప్రారంభమైన సభలోనూ డీఎంకే ఎంపీలు టీషర్టులతోనే హాజరయ్యారు.

మిగితా 2వ పేజీలో

## ఓయూలో కొనసాగుతున్న నిరసనలు

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**



ఉస్మానియా యూనివర్సిటీలో నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. యూనివర్సిటీలో సభలు, సమావేశాలను, ధర్నాలను నిషేధిస్తూ ప్రభుత్వం ఇచ్చిన సర్క్యులర్‌ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల నాయకులు నిరసనలు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ఓయూ ఆర్ట్స్ కాలేజీ వద్ద పలువురు విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు. దీంతో ఓయూలో బంద్ కు ఐక్య విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. అనేక ప్రజా ఉద్యమాలకు వేదికైన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్థులు నిరసన కార్యక్రమాలపై ఆంక్షలు విధించడం ప్రభుత్వం నియంతృత్వ విధానాలకు నిదర్శనమని మండిపడ్డారు. విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తిని రద్దు చేయాలని చేస్తున్న కుట్రలో భాగంగానే ఆంక్షలు అమలు చేస్తున్నారని ఆరోపించారు. 100 సంవత్సరాల చరిత్ర గల ఉస్మానియాలో ఇలాంటి అప్రజాస్వామిక నిషేధాజ్ఞలు, నిర్బంధాలు అమలు కాలేదని.. వెంటనే వివాదస్పద సర్క్యులర్‌ను రద్దు చేయాలని

# తొలి ఏడాదిలోనే 57,924 ఉద్యోగాలను భర్తీ చేశాం



(మొదటి పేజీ తరువాయి)

మీరంతా తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములయ్యే అవకాశం వచ్చింది. జీవిత కాలం గుర్తుండిపోయే సందర్భం. తెలంగాణను ఒక అద్భుత ్మైన రాష్ట్రంగా తీర్చిదిద్దుకోవడంలో మీరంతా భాగస్వా ములు కావాలి" అని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్న అభ్యర్థులను ఉద్దేశించి పిలుపునిచ్చారు.

"ప్రజా ప్రభుత్వం– కొలువుల పండుగ" పేరిట పంచాయతీ రాజ్ శాఖ, గ్రామీణాభివృద్ధి, మున్సిపల్ వ్యవహా రాల శాఖల్లో కారుణ్య, ఇతర నియామకాల కింద 922 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందజేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి గారు లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. "కుటుంబ సభ్యుల నుంచి వారసత్వంగా మీకు చెందాల్సిన ప్రభుత్వ ఉద్యోగాలు.. గత ప్రభుత్వాలు దాదాపు 2015 నుంచి కారుణ్య నియామకాలు చేపట్టకపోవడంతో జీవితంలో అత్యంత విలువైన మీ సమయం కాలగర్భంలో కలిసిపోయింది. తెలంగాణ ఏర్పడితే ఖాళీలన్నింటినీ భర్తీ చేసి యువతలో ఒక విశ్వాసాన్ని, ఆత్మస్థయిర్యాన్ని పెంచడానికి ప్రభుత్వాలు పనిచేస్తాయని భావించారు. కానీ యువతీ యువకుల పట్ల గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే 57,924 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశాం. ఉద్యోగం జీవితంలో వారికి ఒక మరుపురాని గొప్ప అనుభూతిగా మిగిలిపోతుంది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఏ రాష్ట్రంలోనూ తొలి ఏడాదిలో ఇన్ని ఉద్యోగాలిచ్చిన ప్రభుత్వాలు లేవు. ఉద్యోగాల నియామకాల్లో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఒక మోడల్ గా నిలబడింది" అని వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ధనసరి అనసూయ సీతక్క గారు, ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్ రావు గారు, ఎస్. వేణుగోపాలా చారి, పలువురు ఎమ్మెల్యేలు, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి గారు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గారితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉద్యోగమైనా, నాయకత్వమైనా చివరి వరకు నిబద్ధతతో ఉండటం, టెంపర్మెంట్ కోల్పోకపోవడం అత్యంత ముఖ్యమని, కొత్తగా ఉద్యోగాలు పొందినవారంతా తెలంగాణ పురోగతికి కృషి చేయాలని ముఖ్యమంత్రి గారు హితవుపలికారు. ఈ కార్యక్రమంలో మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు గారు, పలువురు ఎమ్మెల్యేలు, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్స్..

# టాలీవుడ్ ప్రముఖులపై కేసులు

(మొదటి పేజీ తరువాయి)

చేసిన బెట్టింగ్ ప్రయోషన్ యాప్స్ జాబితాను పోలీసులు అందజేసినట్టు సమాచారం. అలాగే విచారణ సందర్భంగా విష్ణుప్రియ సంచలన విషయాలను వెల్లడించిందని తెలిసింది. ఆమె మొత్తం 15 బెట్టింగ్స్ యాప్స్‌కు భారీగా డబ్బులు తీసుకుని ప్రమోషన్ చేసినట్టుగా అంగీకరించినట్టు సమాచారం. ఒక్కో వీడియోకు బెట్టింగ్ యాప్ నిర్వాహకులు తనకు రూ.90 వేలు ఇచ్చినట్టుగా పోలీసుల విచారణలో ఆమె వెల్లడించినట్టు తెలిసింది. ఈ మేరకు విష్ణుప్రియ స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసిన పంజాగుట్ట పోలీసులు ఆమె ఫోన్‌ను సీజ్ చేశారని సమాచారం.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

జరిపిన రెండు వేర్వేరు ఆపరేషన్లలో 22 మంది నక్సలైట్లు మరణించినట్లుగా అమిత్ షా పేర్కొన్నారు. నక్సలైట్లపై నిర్దాక్షిణ్యంగా ముందుకెళ్తున్న మోడీ ప్రభుత్వం లొంగిపోవడం నుంచి పునరావసం వరకు అన్ని సౌకర్యాలు అందిస్తున్నప్పటికి.. లొంగిపోని నక్సలైట్లపై జీరో టాలరెన్స్ విధానాన్ని అవలంబిస్తోందన్నారు. వచ్చే ఏడాది మార్చి 31 లోపు దేశం నక్సల్స్ రహితంగా మారబోతోందని స్పష్టం చేశారు. వరుస ఎన్ కౌంటర్లతో మావోయిస్టు పార్టీ భారీ ఎదురుదెబ్బల పాలవుతూ పెద్ద సంఖ్యలో పార్టీ మిలటరీ సభ్యులను కోల్పోతుంది. ఛత్తీస్ గఢ్ లో గత ఏడాది 287మంది మావోయిస్టులు హతమవ్వగా..ఈ ఏడాది ఇప్పటి వరకు జరిగిన వేర్వేరు ఎన్ కౌంటర్లలో 100మందికి పైగా మావోయిస్టులు చనిపోయారు.




# టీ షర్టులతో పార్లమెంట్‌కు తమిళనాడు ఎంపీలు

(మొదటి పేజీ తరువాయి)

దీంతో సభను శుక్రవారానికి వాయిదా వేశారు. మూడు, నాలుగు నిమిషాల్లోనే సభ నేటీకి వాయిదా పడింది. రాజ్యసభలోనూ ఇలాంటి పరిస్థితే నెలకొంది. డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో పాటు, తమిళనాడును అవమానించారని. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు రాసిన దుస్తులనూ కొంతమంది ఎంపీలు ధరించి వచ్చారు. వారిని గమనించిన రాజ్యసభ ఛైర్మెన్ జగదీప్ ధన్కర్ సభా కార్యకలాపాలను గంటసేపు వాయిదా వేస్తున్నట్టు తెలిపారు. టీ షర్టులను తీసివేసి వారు సభకు వస్తే వివిధ పార్టీల నాయకులతో చర్చించాల్సిన కొన్ని విషయాలున్నాయన్నారు. ఛైర్మెన్ పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో టీ–షర్టులు తొలగించే ప్రసక్తే లేదని డీఎంకే ఎంపీలు స్పష్టం చేశారు. వాయిదా అనంతరం మధ్యాహ్నం సభ ప్రారంభమైనపుడు టీ–షర్టు అంశంపై వాదనలు చోటుచ సుకున్నాయి. అనంతరం డిప్యూటీ స్పీకర్ సభను శుక్రవారం ఉదయం 11 గంటల వరకు వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. కనిమొళి నేతృత్వంలోని డీఎంకే ఎంపీలు పార్లమెంటు వెలుపల డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తీవ్రంగా నిరసన తెలిపారు. తమిళనాడు న్యాయమైన డీలిమిటేషన్‌కు పట్టుబడుతోందని, కేంద్రం అవలంభించాలన్న విధానం వల్ల దాదాపు 7 రాష్ట్రాలు ప్రభావితమవుతాయని వారు తెలిపారు. కేంద్రం నుంచి ఈ అంశంపై స్పష్టత రాలేదని, న్యాయమైన డీలిమిటేషన్ వచ్చే వరకు నిరసనను కొనసాగిస్తుంటామన డీఎంకే ఎంపీ తిరుచ్చి శివ స్పష్టం చేశారు.

## నీళ్ల మంత్రి నల్లగొండలోనే ఉన్నా

# చుక్కనీరు తేలేకపోవడం సిగ్గుచేటు

(మొదటి పేజీ తరువాయి)

దొర పాలన అని ప్రజల్లో ద్వేషం నిండే విధంగా అగ్ర నాయకత్వంపై ప్రచారం చేశారు. ఇక ఆశ.. కేసీఆర్ పదివేలు ఇస్తుండు.. నేను పదిహేను వేలు వేస్తా.. ఇద్దరికీ పెన్షన్లు ఇస్తా అని ఆశ పెట్టిండు. ఎతుల వెంకట్ రెడ్డి, కోతుల ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశలు పెట్టి మోసం చేశారు. కాంగ్రెసోడు, బీజేపోడు అభివృద్ధి గురించి మాట్లాడలేదు. మెడికల్ కాలేజీ, ఎస్పీ ఆఫీసు గురించి మాట్లాడలేదు. కొత్త మండలాలు, కొత్త గ్రామ పంచాయతీల గురించి చెప్పలేదు. అసూయ, ద్వేషం, ఆశ నింపి ఓడగొట్టారు అని ఆ సింగర్ చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు.

కేసీఆర్ హయాంలో భూముల ధరలు పెరిగాయి. దాంతో అందరి సంపద పెరిగింది. టీఆర్ఎస్ సంపద పెరగొద్దు.. కానీ కాంగ్రెస్, బీజేపీ సంపద పెరగాలట. కేసీఆర్ దొర అని యూట్యూబ్‌లో పనికిమాలిన చెత్త మాట్లాడి తిట్టని తిట్లు తిట్టి విషప్రచారం చేసి అధికారంలోకి వచ్చిండు. ఇవాళ అదే యూట్యూబ్ వాళ్లను గుడ్డలుడదీసి కొడుతాడట. ఆయన కాడికి వస్తే అన్ని గుర్తుకు వస్తున్నాయి. ఇదివరకు ఎవరికి భార్యాలు పిల్లలు లేరట. ఈయనకు మాత్రమే ఉన్నారట. నాయకులను నీచంగా వికృతంగా మాట్లాడి.. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిండు రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు.

ప్రతీ గ్రామం నుంచి వరంగల్ సభకు కార్యకర్తలు తరలి రావాలి గులాబీ జెండా కప్పుకున్న ప్రతి బిడ్డ వరంగల్ రావాలి

కాంగ్రెస్ కంచర గాడిదలను చూసిన తర్వాతనే ప్రజలకు కేసీఆర్ గొప్పతనం తెలిసి వచ్చిందన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. కర్కశంగా పాలిస్తున్న కాంగ్రెస్ నుంచి విముక్తి కల్పించేందుకు మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. ఇవాళ సూర్యాపేటలో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన కేటీఆర్, అధికారం పోయినా ప్రజల్లో మాత్రం టన్నుల కొద్ది అభిమానం అలాగే ఉందన్నారు. ప్రతీ తెలంగాణ బిడ్డకు గుండె ధైర్యంగా గులాబీ జెండానే ఉందన్నారు. ఈ సంవత్సరం అంతా బీఆర్ఎస్ పోరాటనామ సంవత్సరమే అన్న కేటీఆర్, అందుకు ఏప్రిల్ 27న తొలి అడుగు పడబోతుందన్నారు.

"దశాబ్దాల పాటు తెలుగు వాళ్ళను మదరాసీలు అని పిలిచేది. దాన్ని మార్చిన నాయకుడు ఎన్టీఆర్. ఒక పార్టీ పెట్టి భారతదేశంలో తెలుగు వాళ్ళు కూడా ఉన్నారని చెప్పిన నాయకుడు నందమూరి తారక రామారావు. ఈ దేశంలో తెలంగాణకు ఒక ప్రత్యేక అస్తిత్వం ఉందనీ, తెలంగాణ అనే పౌరుషాల గడ్డ ఉందని ఎలుగెత్తి చాటిన నాయకుడు కేసీఆర్. భారతదేశ స్వాతంత్ర చరిత్రలో 25 ఏళ్ల విజయవంతంగా కొనసాగుతున్న అతికొద్ది పార్టీల్లో బీఆర్ఎస్ ఒకటి.కేసీఆర్ మోకాలు ఎత్తుకు కూడా సరిపోనీ వాళ్ళు ఆయన గురించి అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారు. వాన పాములు నాగుపాముల లెక్క బుసలు కొడుతున్నాయి. తమ స్థాయి మరచి గ్రామ సింహాలు కూడా కేసీఆర్ మీద మాట్లాడుతున్నాయి.

100 సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ఒకవైపు, దేశాన్ని నడుపుతున్న బీజేపీ ఒకవైపు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా ఉంటూ ఢిల్లీలో చక్రం తిప్పుతున్న చంద్రబాబు నాయుడు ఇంకోవైపు ఉన్నా రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో కేసీఆర్ పార్టీ పెట్టి నడపడం ఆషామాషీ విషయం కాదు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను కాంగ్రెస్ పార్టీకి తాకట్టు పెట్టిన తెలంగాణ ప్రజాసమితిని చూసిన ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడుతుందన్న నమ్మకం చచ్చిపోయింది. కానీ 2001లో ఒక్కడిగా బయలుదేరి శూన్యం నుంచి సునామీ సృష్టించి తెలంగాణ సాధించిన మహా నాయకుడు కేసీఆర్. ఇదే చరిత్ర. కేసీఆర్ లేకపోతే గులాబీ జెండా లేకపోతే తెలంగాణ వచ్చేదే కాదు. ప్రజలు, ప్రజా సంఘాలు, విద్యార్థుల పోరాటాలకు కేసీఆర్ గారి నాయకత్వం తోడై విజయం సాధించాం. 25 ఏళ్ల పార్టీ చరిత్రలో మొదటి 14 ఏళ్ల ఉద్యమ పార్టీగా విశ్వరూపాన్ని చూపించాం. ప్రజాస్వామ్య బద్ధంగా తమ డిమాండ్లను నెరవేర్చుకోవచ్చని దేశ ప్రజలకు నిరూపించిన పార్టీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే పేదల కోసం ఎలా పనిచేయవచ్చో పదేండ్ల పాట్ను చూపిస్తూ దేశంలోనే తెలంగాణను నంబర్ వన్ చేసిన నాయకత్వం కేసీఆర్ ది. ఇప్పుడు ప్రతిపక్ష పాత్రలో ప్రజల పక్షాన ఎలుగెత్తి పోరాడుతున్న ఒకే ఒక్క పార్టీ బీఆర్ఎస్. ప్రతి తెలంగాణ బిడ్డకు గుండె ధైర్యం ఈ గులాబీ జెండా. మాకు ఉద్యమం కొత్త కాదు అధికారం కొత్త కాదు ప్రతిపక్ష పాత్ర కొత్త కాదు. తిరిగి అధికారంలోకి రావాలని కోరుకోవడం మాకోసం కాదు ప్రజల కోసం. చరిత్రలో ఒక అనివార్యమైన సందర్భంలో బీఆర్ఎస్ పుట్టింది. తెలంగాణ బాగు కోసం మాత్రమే మళ్ళీ అధికారం కోరుకుంటున్నాం. కర్కశంగా పాలిస్తున్న కాంగ్రెస్ పీడ నుంచి తెలంగాణ ప్రజలను కాపాడేందుకే మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావాలి. ఫీనిక్స్ పక్షిలాగా బీఆర్ఎస్ క్యాడర్ కదం తొక్కుతున్నారు.

ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులకు భయపడకుండా పోరాడుతున్న గులాబీ సైన్యానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్న. ముఖ్యమంత్రి రేవంత్ ది ఒక వికృతమైన మనస్తత్వం. చిన్న వయసులో ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డికి పర్సనాలిటీ పెంచుకోవడం మీద కంటే పర్సంటేజీలు పెంచుకోవడం మీదనే ఎక్కువ ఇంట్రెస్ట్ ఉంది. ఢిల్లీకి మూటలు పంపి పదవిని కాపాడుకునే ధ్యాస తప్ప రేవంత్ కు ఏం లేదు. అసూయ, ద్వేషం, ఆశ ఈ మూడు అంశాలే బీఆర్ఎస్ ఓటమికి కారణం. యూట్యూబ్ ను అడ్డం పెట్టుకొని ముఖ్యమంత్రి అయిన సన్నాసి రేవంత్ రెడ్డి ఇవాళ అదే యూట్యూబ్ జర్నలిస్టులను బట్టలూడదీసి కొడతా అంటున్నాడు. 100కు 100% రుణమాఫీ చేశామని నిరూపిస్తే మా పదవులను వదిలిపెడతామని చెప్తే ఇప్పటిదాకా ఆ సవాల్ ని కాంగ్రెస్ నాయకులు ఎవరు స్వీకరించలేదు." అని అన్నారు.

# విద్యార్థులు భయాన్ని వీడి ధైర్యంగా పరీక్షలు రాయాలి...

• ఎంపీడీవో జయశీల



**బలగం టీవీ , బోయినిపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం పదో తరగతి విద్యార్థులు భయాన్ని వీడి ధైర్యంగా పరీక్షలు రాయాలని ఎంపీడీవో జయశీల విద్యార్థులకు సూచించారు. శుక్రవారం నుండి పదో తరగతి పరీక్షలు జరుగుతున్న సందర్భంగా ఎంపీడీవో జయశీల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పదవ తరగతి విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికిలోను కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని తెలిపారు. విద్యార్థులకు పదవ తరగతి పరీక్షలు కీలకమని అన్నారు. పరీక్షలపై దృష్టి సారించి మంచి ఫలితాలు సాధించాలని అన్నారు.నిర్దేశించుకున్న లక్ష్యం కోసం విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా శ్రమించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు

# విలేకరి పేరుతో బెదిరింపులు

## గ్యాస్ ఆఫీస్ లో వీరంగం...! పైపులు దొంగతనం...?

**బలగం టీవీ,ఎల్లారెడ్డిపేట**




రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఓ వ్యక్తి వార్త విలేకరి అంటూ గ్యాస్ ఆఫీస్ లో పైపు చోరీకి గురిచేశాడు. సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం గురువారం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో ఓ వ్యక్తి గ్యాస్ ఆఫీస్ లోకి చొరబడి నేను విలేకరిని తనకు గ్యాస్ పైపులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తించాడు. నాకు గ్యాస్ ట్రైపు ఇవ్వకుంటే మీ ఆఫీస్ లో గొడవ చేస్తానని బెదిరించాడు. సిబ్బంది భయభ్రాంతులకు గురై గ్యాస్ పైపు కౌంటర్ పై పెట్టగా సదరు వ్యక్తి పైపులు చోరీ చేసి ఆఫీస్ నుంచి ఫరారయ్యాడు. ఇతను పైన ఎల్లారెడ్డిపేట ఎస్సై రమాకాంత్ కు ఫిర్యాదు చేయడంతో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.



# సీనియర్ నాయకుడిని పరామర్శించిన చల్మెడ..

**బలగం టీవీ ,కోనరావుపేట**

కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మందాల శ్రీనివాస్ తండ్రి మందాల మల్లయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని గురువారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు గపరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దేవయ్య, సింగిల్ విండో ఛైర్మన్ బండ నర్సయ్య, రామ్మోహన్ రావు, మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్ సీనియర్ నాయకులు పర్శరములు, వంశీ, మల్లేష్, శ్రీనివాస్, ప్రతాపరెడ్డి, రత్నాకర్ తదితరులు ఉన్నారు.

# 'బీజేపీలో సీనియర్ దళిత మహిళకు అవమానం'

## కొత్తగా పార్టీలో చేరిన వారికీ అందలం

## సీనియర్లకు అవమానం

## పార్టీ నాయకత్వం పై మహిళ నాయకత్వం అసంతృప్తి

**బలగం టీవీ,ఎల్లారెడ్డిపేట**



ఎల్లారెడ్డిపేట మండల బీజేపీ లో దళిత మహిళలకు ఆదరణ లేదని తాను బిజెపి పార్టీలో సీనియర్ నాయకురాలిగా కొనసాగుతూ పలు దఫాలుగా వివిధ స్థాయిలో జరిగిన ఎన్నికల్లో తాను తన భర్త సైతం మండలంలో బీజేపీ బలోపేతా నికి కృషి చేస్తున్నామని పార్టీలో కొత్తగా చేరిన మహిళా నాయకత్వాన్ని అందలం ఎక్కించి సీనియర్ మహిళలను అవమానిస్తున్నారని బీజేపీ సీనియర్ నాయకురాలు బుర్క సంగీత అన్నారు. వన్ నేషన్ – వన్ ఓటు అనే నినాదంతో ఎల్లారెడ్డి పేట లో గల ఓ భవనంలో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి మహిళా విభాగం నాయకురాళ్లు సైతం పార్టీ ఆదేశాల మేరకు హాజరయ్యారు.సమావేశంలో బిజెపి మహిళ విభాగం నూతన అధ్యక్షురాలు గా ఎన్నికైన దుంపేటి స్రవంతిని వేదికపైకి మండల బీజేపీ నాయకత్వం ఆహ్వానించింది.కాగ ఈ సమావేశంలో ఇదే మండలం రాచర్ల గొల్లపల్లికి చెందిన మాజీ వార్డు సభ్యురాలు దాసరి పూర్ణిమ తో పాటు ఎల్లారెడ్డిపేట కు చెందిన బుర్క సంగీత, మరో మహిళ నాయకురాలు సైతం హాజరయ్యారు. పార్టీలో నూతనంగా చేరిన స్రవంతిని వేదిక పైకి మండల నాయకత్వం ఆహ్వానించింది పార్టీలో సీనియర్ దళిత మహిళ విభాగం నాయకురాలిగా కొనసాగుతున్న బుర్కా సంగీతను వేదిక పైకి ఆహ్వానించక పోవడంతో కాసేపు స్టేజి ముందు కూర్చొని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

# బాధితునికి పరామర్శ

**బలగం టీవీ , బోయినిపల్లి**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామ మాజీ సర్పంచుల జె.ఎ.సి రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి బూర్గుల నందయ్య కాలు తుంటి ఆపరేషన్ అయినందున గురువారం ఆయనను వారి నివాసంలో మాజీ సర్పంచుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు అక్కెనపెల్లి కరుణాకర్, జిల్లా నాయకులు చిందం రమేష్, గుంటి శంకర్, కొప్పుల స్వామి, జూలపల్లి అంజన్ రావు తదితరులు కలిసి పరామర్శించినారు

## టోకేన్ పద్ధతి ప్రకారం

# కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకుని రావాలి..

**-2 లక్షల 50 వేలమెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనా**

**-అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**

**బలగం టీవీ , సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లాలో యాసంగి మార్కెటింగ్ సీజన్ 2024-25 లో పండిన నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అన్నారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ తన చాంబర్ లో యాసంగి మార్కెటింగ్ సీజన్ 2024-25 ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ రివ్యూ నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ జిల్లాలో 2 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందనే అంచనా ఉందని, వీటి కొనుగోలుకు అవసరమైన కొనుగోలు కేంద్రాల తుది జాబితా సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. యాసంగి ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏ మాసం ఎంత ధాన్యం దిగుబడి కొనుగోలు కేంద్రాలకు వస్తుందో మండలాల వారిగా ముందస్తుగానే ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. హార్వెస్టర్లతో సమావేశం నిర్వహించి టోకెన్ పద్ధతి ప్రకారం క్రమ పద్ధతిలో పంట కోతలు జరిగి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం చేరుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ప్రస్తుత యాసంగి కొనుగోలు సీజన్ లో వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల కేంద్రాలను తగ్గించి వాటి స్థానంలో ఐకేపి కేంద్రాలు ఎక్కువ ఏర్పాటు చేయాలని అన్నారు. ఆకస్మిక వర్షాలు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు.

జిల్లాలో అందుబాటులో ఉన్న ఎలక్ట్రానిక్ వేయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు ,ప్యాడి క్లీనర్లు , టార్పాలిన్ లు కొనుగోలు కేంద్రాలకు ఎన్ని అందిస్తున్నారు పూర్తి వివరాలు నివేదిక అందజేయాలని పౌరసరఫరాల శాఖ అధికారిని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చే షెడ్యూల్ ప్రకారం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు దగ్గరే ధాన్యం నాణ్యతను కట్టుదిట్టంగా పరిశీలించాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు ఉండడానికి వీలు లేదని అన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి అధికారులు, సిబ్బందికి అవసరమైన శిక్షణ అందజేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఎం సివిల్ సప్లై అధికారి రజిత, డిసిఎస్ఓ వసంత లక్ష్మి, జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్, అదనపు డిఆర్డిఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న గుడికి రూ. 100 కోట్లు ఇస్తామని కేసీఆర్ మోసం చేసిండు..

**-30 ఏండ్ల ఎస్సీ వర్గీకరణ కల ప్రజా ప్రభుత్వంలో నెరవేరింది**

**-మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది**

**-ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్**

**బలగం టీవీ , వేములవాడ**

మహిళలను కోటీశ్వరులు చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ మండల పరిషత్ లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ హాజరై చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. కేసీఆర్ నా లగ్గం రాజన్న ఆలయంలో అయ్యిందని,ఏటా 100 కొట్లు రాజన్న ఆలయానికి ఇస్తం అని మోసం చేశారని అన్నారు. గత ప్రభుత్వం ప్రతి బడ్జెట్ లో నిధులు కేటయిస్తామని మోసం చేశారని,ప్రజా ప్రభుత్వంలో బడ్జెట్ లో 50 కొట్లు కేటాయించడం జరిగిందని అన్నారు.

ప్రస్తుత బడ్జెట్లో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క దేవస్థాన అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు.అలాగే సాగు నీటికి ఇబ్బంది లేకుండా మల్రిపల్లి రిజర్వాయరు పనులు ముమ్మరంగా సాగుతున్నాయని,ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి మహిళా తల్లులకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించామని అన్నారు. కేసీఆర్ గతంలో బొంబాయి,దుబాయ్ లో మరణించిన వారికి 5 లక్షల రూపాయల ఎక్స గ్రెసియ ఇస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని,ప్రజా ప్రభుత్వంలో గల్ఫ్ లో మరణించిన వారికి 5 లక్షల ఎక్స్గ్రేషియా అందజేశామని అన్నారు.

మహిళలని కోటీశ్వరులగా చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని,మన జిల్లాలో 600 కొట్లు కేటాయించడం జరిగిందని,మహిళా తల్లులు ముందుకు వస్తే రైస్ మిల్లు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఇస్తామని అన్నారు.30 సంవత్సరాల కల ఎస్సి వర్గీకరణ ప్రజా ప్రభుత్వంలో నెరవేరింది అన్నారు. ఈ రాష్ట్రంలో బీసీ ల లెక్క ఇప్పటివరకు పక్కగా లేదన్నారు . రాజీవ్ గాంధీ పాదయాత్ర చేస్తున్న సమయంలో దేశంలో కుల గణన జరగాలని తద్వారా వారికి దేశ సంపద ఇవ్వాలని అన్నారు..వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేసి బీసీ జనాభా 56.37 శాతంగా ఉందని బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచడం జరిగిందని అన్నారు .

శాసనసభలో రెండు చారిత్రాత్మక బిల్లులు ప్రవేశ పెట్టే సమయంలో మీరు ఇచ్చిన అవకాశం ద్వారా నేను అందులో పలు పంచుకోవడం జరిగిందని అన్నారు. అసలు కుల గణనలో కేసీఆర్, కెటిఆర్ హరీష్ రావు పాల్గొన కుండా ప్రభుత్వం పై అనవసర ఆరోపణలు చేస్తున్నారని అన్నారు .ప్రతి రోజూ ప్రజల మధ్య ఉంటూ ప్రజ సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం పాటుపడలని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా పని చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మార్వో విజయ ప్రకాష్ రావ్, రూరల్ ఎమ్మార్వో ఎండి అబూబకార్ ,ఎంపీడీవో రాజీవ్ మల్హోత్రా, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రోండి రాజు, అర్బన్ మండల అధ్యక్షుడు పిల్లి కనుకయ్య, రూరల్ మండల అధ్యక్షులు వకుల భరణం శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

## వెంకట సాయి స్వచ్ఛంద సంస్థ ఆర్థిక సహాయాలు

## గ్రామస్తుల సహకారంతోనే సహాయం చేస్తున్న ధర్మ గౌడ్

**బలగం టీవి, ఎల్లారెడ్డిపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం సింగారం గ్రామంలో వెంకట సాయి స్వచ్ఛంద సంస్థ ద్వారా గ్రామంలోని ఎంతో మంది నిరుపేదలకు ఆర్థిక సహాయం అందిస్తూ ప్రజల మనల్ని పొందుతున్న ధర్మయ్య గౌడ్. వివరాల్లోకి వెళితే సింగారం గ్రామానికి చెందిన బంగ్లా వెంకటయ్య కుమార్ ధర్మ గౌడ్ కు గ్రామం మీద ఉన్న ప్రజల నమ్మకం పై మమకారంతో ఎంతోమంది నిరుపేదలకు తోచిన కాడికి ధన రూపేనా వస్తురూపేనా సహాయం అందిస్తూ పేద ప్రజల గుండెల్లో గొప్పవాడిగా నిలుస్తున్నాడు. ఇదే క్రమంలో ఇటీవల 20 రోజుల కింద మరణించిన పూటకుల లక్ష్మమ్మ, సంపంగి స్వామి అనే ఇద్దరు వ్యక్తులు వివిధ కారణాల ద్వారా చనిపోవడం పట్ల ధర్మ గౌడ్ తీవ్ర దిబ్బంతికి గురై వారి కుటుంబాన్ని గురువారం రోజు పరామర్శించి ఓదార్చారు. అలాగే చనిపోయిన వారి ఆత్మ శాంతింప ఒక్కొక్కరికి 25 కిలోల బియ్యంతో పాటు ఐదు వేల రూపాయల నగదును కుటుంబ సభ్యులకి అందజేసి అండగా నిలిచాడు. ఇప్పటివరకు గ్రామంలో ఎంతో మంది నిరుపేదలకు ఆర్థిక సాయం అందించినందుకు ధర్మ గౌడ్ గ్రామస్తులు పలువురు రాజకీయ నాయకులు ధన్యవాదాలు తెలుపుతున్నారు.

## సినిమాల్లో అసభ్యకర స్టెప్పులపై మహిళ కమిషన్ సీరియస్

బలగం టీవీ, హైదరాబాద్

తెలుగు సినిమా పాటల్లో ఈ మధ్య డ్యాన్స్ అసభ్యకరంగా ఉంటున్నాయని మహిళా కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. మహిళలను తక్కువ చేసి చూపించే డ్యాన్స్ స్టెప్పులను వెంటనే నిలిపివేయాలని ఆదేశించింది. తమ ఆదేశాలను బేఖాతరు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఇటీవల సినిమా పాటల్లో డ్యాన్స్ స్టెప్స్ అసభ్యంగా ఉండటంతో పాటు మహిళలను కించపరిచే విధంగా ఉన్నాయని మహిళా కమిషన్‌కు పలు ఫిర్యాదులు అందాయి. ఇటీవల వచ్చిన రవితేజ మిస్టర్ బచ్చన్ సినిమాతో పాటు బాలకృష్ణ డాకు మాహారాజ్, నితిన్ రాబిన్ హుడ్ సినిమాలలో డ్యాన్స్ స్టెప్స్ అసభ్యంగా ఉండటంతో పాటు మహిళలను కించపరిచే విధంగా ఉన్నాయని మహిళా కమిషన్‌కు ఫిర్యాదులు అందాయి.

దీనిపై మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద గురువారం స్పందిస్తూ.. సినిమా అనేది సమాజంపై గాఢ ప్రభావం చూపగల ఒక శక్తిమంతమైన సాధనమని అన్నారు. సినిమాల్లో మహిళలను అవమానకరంగా, అశ్లీలంగా చిత్రీకరించే అంశాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ఆమె వ్యాఖ్యానించారు. ఈ సందర్భంలో దర్శకులు, నిర్మాతలు, కొరియోగ్రాఫర్లు మరియు సంబంధిత ఇతర వర్గాలు బాధ్యతాయుతమైన వైఖరి ప్రదర్శించాలని ఆమె సూచించారు. మహిళలను తక్కువ చేసి చూపే నృత్య రీతులను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనట్లయితే తగిన చర్యలు తీసుకోక తప్పదని ఆమె హెచ్చరించారు. సినిమా రంగం సమాజానికి సానుకూల సందేశాలను అందించడం, మహిళల గౌరవాన్ని కాపాడటం అనేది నైతిక బాధ్యత. యువత, పిల్లలపై సినిమాలు చూపించే ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని, సినిమా పరిశ్రమ స్వీయ నియంత్రణ పాటించాల్సిన అవసరం ఉంది. ఈ అంశంపై ప్రజలు, సామాజిక సంస్థలు తమ అభిప్రాయాలను, సూచనలను మహిళా కమిషన్‌కు పంపవచ్చు. దీనిపై లోతుగా చర్చించి తగిన చర్యలు చేపడతామని మహిళా కమిషన్ ఒక ప్రకటనలో తెలిపింది.

## ఈ నగరానికి ఏమైంది 2' గురించి హింట్ ఇచ్చిన తరుణ్ భాస్కర్

బలగం టీవీ, హైదరాబాద్




విశ్వక్ సేన్ హీరోగా టాలెంటెడ్ దర్శకుడు తరుణ్ భాస్కర్ తెరకెక్కించిన ఈ ఈ నగరానికి ఏమైంది సీక్వెల్‌కు అభిమానులు ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్నారు. అయితే ఈ ఏడాది ఉగాదితో సినిమా స్టార్ట్ అయ్యే సూచనలు ఉన్నట్టు తెలుస్తుంది. లేటెస్ట్‌గా 'ఈ' అంటూ దర్శకుడు తరుణ్ భాస్కర్ తన సోషల్ మీడియాలో పెట్టిన స్టోరీ వైరల్‌గా మారింది. 'ఈ సంవత్సరం కొన్ని బాకీలు తీర్చాలె' అంటూ ఈ నగరానికి ఏమైంది లో విశ్వక్ సేన్ సింబల్ నల్ల కళ్లద్దాలు పెట్టి పోస్ట్ చేశాడు. దీంతో ఈ సినిమా షఉటింగ్ గురించి హింట్ ఇచ్చినప్పటికి మరింత క్లారిటీ రావాల్సి ఉంది.



## చాహల్ ధనశ్రీకి విడాకులు మంజూరు

బలగం టీవీ, హైదరాబాద్

క్రికెటర్ యజువేంద్ర చాహల, ధనశ్రీ వర్మ వివాహ బంధానికి తెరపడింది. వీరికి ముంబైలోని ఫ్యామిలీ కోర్టు విడాకులు మంజూరు చేసింది. ఈ మేరకు తుది తీర్పు వెలువరించింది. 2022 నుంచే ఈ ఇద్దరూ వేర్వేరుగా ఉంటున్నారు. ఈ క్రమంలో 2025 ఫిబ్రవరి 5న ముంబైలోని ఫ్యామిలీ కోర్టులో విడాకుల కోసం ఇద్దరూ దరఖాస్తు చేసుకున్నారు. ఇక పరస్పర అంగీకారంతో ఈ జంట విడాకులు తీసుకోవాలని కోరుకుంటున్న నేపథ్యంలో ఆరు నెలల కూలింగ్ పీరియడ్‌ను మినహాయించాలని ఫ్యామిలీ కోర్టును అభ్యర్థించగా అందుకు న్యాయస్థానం ఒప్పుకోలేదు. దీనిని సవాల్ చేస్తూ చాహల్ తరపు న్యాయవాది హైకోర్టును ఆశ్రయించగా అందుకు న్యాయస్థానం పిటీషన్‌దారుకు అనుకూలంగా తీర్పునిచ్చింది. 2022 నుంచే విడివిడిగా ఉంటున్నందున మళ్లీ ఆరు నెలల కూలింగ్ పీరియడ్ అవసరం లేదని స్పష్టం చేసింది. అంతేకాదు మార్చి 20 లోపు విడాకుల అంశంపై తుది తీర్పు ఇవ్వాలని ఫ్యామిలీ కోర్టును ఆదేశించింది. ఈ నేపథ్యంలో చాహల్ – ధనశ్రీ జంటకు విడాకులు మంజూరు చేస్తూ ఫ్యామిలీ కోర్టు గురువారం తుది తీర్పు వెలువరించింది. ధనశ్రీకి భరణం కింద రూ. 4.75 కోట్లు ఇచ్చేందుకు చాహల్ ఇప్పటికే అంగీకరించారు. ఈ మొత్తంలో ఇందులో రూ. 2.37 కోట్లు చెల్లించాడు కూడా. కాగా, దంత వైద్యురాలైన ధనశ్రీ వర్మను 2020 డిసెంబర్ 22న చాహల్ పెండ్లి చేసుకున్నారు.

# బౌలర్లకు బీసీసీఐ గుడ్‌న్యూస్..

### ఐపీఎల్‌లో బంతికి ఉమ్మి రాయడంపై నిషేధం ఎత్తివేసిన బీసీసీఐ

- రేపటి నుంచి ఐపీఎల్ 18వ సీజన్
- బంతిని రివర్స్ స్వింగ్ చేసే పేసర్లకు కలిసిరానున్న తాజా నిర్ణయం



బలగం టీవీ, హైదరాబాద్

ఐపీఎల్ 18వ సీజన్ రేపు ప్రారంభం కానుంది. ఈ క్రమంలో ఐపీఎల్‌లో బౌలర్లకు బీసీసీఐ గుడ్ న్యూస్ చెప్పింది. బంతికి ఉమ్మి రాయడంపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది. ఇకపై బౌలర్లు బంతిపై ఉమ్మి రుద్దుకోవచ్చని తెలిపింది. ఈ నిర్ణయం బంతిని రివర్స్ స్వింగ్ చేసే పేసర్లకు కలిసిరానుంది. ముంబయిలో ఐపీఎల్ పది జట్ల కెప్టెన్ల భేటీ జరిగింది. ఈ సమావేశంలో మెజారిటీ కెప్టెన్లు బంతికి ఉమ్మి రాయడంపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయాలని ప్రతిపాదించారు. దీంతో బీసీసీఐ తాజా నిర్ణయం తీసుకుంది. మహమ్మారి కరోనా సమయంలో ఐసీసీ బంతిపై బౌలర్లు లాలాజలం (ఉమ్మి) రాయడాన్ని నిషేధించిన విషయం తెలిసిందే.

ఐపీఎల్ జట్ల కెప్టెన్లతో బీసీసీఐ గురువారం సమావేశం నిర్వహించింది. ఇందులో బీసీసీఐ ఈ కీలక నిర్ణయాలు తీసుకుంది. పలు కొత్త రూల్స్ గురించి బీసీసీఐ కెప్టెన్లకు వివరించింది. కరోనా మహమ్మారి నేపథ్యంలో బంతిని మెరిసేందుకు సలైవా (ఉమ్మి)ని వాడడాన్ని ఐసీసీ నిషేధించింది. బీసీసీఐ సైతం ఐపీఎల్‌లోనూ నిషేధాన్ని అమలు చేసింది. ముంబయిలో జరిగిన ఐపీఎల్ కెప్టెన్ల సమావేశంలో సలైవా ఉపయోగంపై ఉన్న బ్యాన్‌ను ఎత్తివేస్తూ బీసీసీఐ నిర్ణయం తీసుకుందని ఓ ఉన్నత అధికారి చెప్పినట్లుగా ఓ నివేదిక తెలిపింది. చాలామంది కెప్టెన్లు బ్యాన్ ఎత్తివేసేందుకు అనుకూలంగా ఉన్నారని.. ఐపీఎల్ మార్గదర్శకాలు ఐసీసీ అధికార పరిధికి మించినవని ఆ అధికారి పేర్కొన్నారు. కరోనాకు ముందు బంతికి షైన్ అయ్యేలా లాలాజలాన్ని ఉపయోగించడం సాధారణమైన విషయం. ప్రస్తుతం కరోనా ముప్పు ఏమీ లేదని.. నిషేధం ఎత్తివేసినా ఇబ్బంది లేదని ఆ అధికారి తెలిపారు.

కరోనా మహమ్మారి తర్వాత టీమిండియా ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ సహా పలువురు బౌలర్లు సలావై వాడకంపై నిషేధాన్ని ఎత్తివేయాలని ఐసీసీని కోరారు. బంతి పాతబడిన సందర్భంలో బౌలర్లు సలైవాను ఉపయోగించి బంతిని మెరిసేలా చేసి.. రివర్స్ స్వింగ్‌ను రాబడుతుంటారు. అలాగే, కొత్తగా ఐపీఎల్ మ్యాచ్‌లో రెండో ఇన్నింగ్స్ 11వ ఓవర్ తర్వాత రెండోబాల్‌ను ఇవ్వనున్నది. రాత్రిపూట జరిగే ఈ మ్యాచ్‌పై పడే మంచు ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఈ రూల్‌ని తీసుకువచ్చింది. అయితే, బంతి మార్పుపై అంపైర్ల నిర్ణయానికే వదిలివేసింది. బంతిని మారుస్తారా? లేదా? అన్నది అంపైర్లు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. మంచు ప్రభావం ఆధారంగా నిర్ణయం తీసుకోనున్నారు. ఈ రూల్ రాత్రి మ్యాచులకు మాత్రమే వర్తించనున్నది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ తొలి మ్యాచ్ డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మధ్య జరుగనున్నది. మెగా టోర్నీలో పది జట్లు పాల్గొంటాయి. 65 రోజుల పాటు 13 వేదికల్లో 74 మ్యాచులు జరుగనున్నాయి.

### యూకే పార్లమెంట్‌లో

## లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అందుకున్న మెగాస్టార్



బలగం టీవీ, హైదరాబాద్

మెగాస్టార్ చిరంజీవి యూకే పార్లమెంట్‌లో ప్రతిష్ఠాత్మక లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అందుకున్నారు. మార్చి 19న లండన్‌లోని పార్లమెంట్ భవనంలో చిరుకు బ్రిడ్జ్ ఇండియా (లండన్ వేదికగా పనిచేసే ప్రవాస భారతీయుల థింక్ ట్యాంక్) సంస్థ ఈ అవార్డు ప్రదానం చేసింది. ఈ ఈవెంట్‌లో యూకే ఎంపీలు నవేంధు మిశ్ర, సొజన్ జోసెఫ్, బాబ్ బ్లాక్‌మెన్ పాల్గొన్నారు. సినిమా ఇండస్ట్రీకి అందించిన సేవలకుగానూ ఆయనను ఈ అవార్డు లభించింది.

**అలాంటి చర్యలకు మద్దతు ఇవ్వను**

టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి యూకేకు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే, తనను కలిసేందుకు ఉత్సాహం చూపే అభిమానుల నుంచి కొందరు డబ్బులు వసూలు చేస్తున్న విషయం చిరంజీవి దృష్టికి వచ్చింది. ఆయన ఈ పరిణామంపై ఆగ్రహం వెలిబుచ్చారు. ఈ మేరకు సోషల్ మీడియాలో స్పందించారు.

"ప్రియమైన ఫ్యాన్స్ కు... యూకేలో నన్ను కలవాలని మీరు చూపుతున్న ప్రేమ, ఆప్యాయత నన్ను ఎంతగానో కదిలించింది. అయితే, కొంతమంది వ్యక్తులు ఇలాంటి ఫ్యాన్ మీటింగ్స్ కు రుసుము వసూలు చేయడానికి ప్రయత్నిస్తున్నారని నాకు సమాచారం అందింది. ఈ ప్రవర్తనను నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఎవరైనా ఇలాంటి రుసుము వసూలు చేసి ఉంటే వెంటనే తిరిగి ఇచ్చేయండి. అభిమానులు దయచేసి జాగ్రత్తగా ఉండాలి. ఇలాంటి చర్యలకు నేను ఎక్కడా మద్దతు ఇవ్వనని తెలుసుకోండి. మనం పంచుకునే ప్రేమ, ఆప్యాయతల బంధం అమూల్యమైనది. దీనిని ఎవరూ ఏ విధంగానూ డబ్బుతో కొనలేరు. మన సమావేశాలు నిబద్ధతతో నిర్వహించుకుందాం... వీటి నుంచి ఎవరైనా డబ్బు సంపాదించుకోవడాన్ని నివారిద్దాం" అని చిరంజీవి వివరించారు.

## 'జాక్' నుంచి 'కిస్' లిరికల్ సాంగ్ విడుదల

బలగం టీవీ, హైదరాబాద్

సిద్ధూ జొన్నలగడ్డ, వైష్ణవి చైతన్య జంటగా బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'జాక్'. కొంచెం క్రాక్ అనేది ట్యాగ్ లైన్. ఎస్‌వీసీసీ బ్యానర్‌పై బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ సినిమా నుంచి ఇప్పటికే టీజర్, ఓ పాట విడుదలయ్యాయి. తాజాగా కిస్ అంటూ సాగే మరో పాటను మేకర్స్ విడుదల చేశారు.




## బెట్టింగ్ యాప్‌లకు నటీనటులు ప్రచారం చేయడంపై స్పందించిన టీఎఫ్‌సీసీ

బలగం టీవీ, హైదరాబాద్

బెట్టింగ్ యాప్‌లకు నటీనటులు ప్రచారం చేయడంపై తెలంగాణ ఫిలిమ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (టీఎఫ్‌సీసీ) స్పందించింది. నటీనటుల జీవన విధానం మారడం వల్ల బెట్టింగ్ యాప్‌లాంటి ప్రచారాల్లో పాల్గొంటున్నారని పేర్కొంది. కొంతమంది తెలియక, మరికొంతమంది తెలిసి ప్రమోషన్ చేస్తున్నారని తెలిపింది. ఈ మేరకు టీఎఫ్‌సీసీ ప్రకటన విడుదల చేసింది. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్స్ నిర్వహించే నటీనటులపై చర్యలు తీసుకోవాలని 'మా'ను కోరతామని, ఈ మేరకు రెండు రోజుల్లో లేఖను అందిస్తామని తెలిపింది. సినిమా వారైనా, మరొకరైనా చట్టానికి, న్యాయానికి కట్టుబడి ఉండాలని టీఎఫ్‌సీసీ పేర్కొంది. బెట్టింగ్ యాప్‌ల వ్యవహారంపై రెండు రోజులుగా సినిమా పరిశ్రమలో చర్చ జరుగుతున్నట్లు తెలిపారు. ఆ యాప్‌ల వల్ల సమాజానికి చెడు జరుగుతుంటే ప్రమోషన్లు చేయడం తప్పే అవుతుందని స్పష్టం చేసింది.

# అప్పుల్లో ఉన్నా హామీలు నెరవేరుస్తాం



## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**బలగం టీవి, హైదరాబాద్**

రాష్ట్రం అప్పుల్లో మునిగి ఉన్నా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం ఖమ్మం జిల్లాలోని పెనుబల్లి మండలంలోని రామచంద్రాపురం గ్రామాన్ని మోడల్ గ్రామంగా ఎంపిక చేసి అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసి, పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో సరైన అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. గత 15 నెలలుగా ఇందిరమ్మ పాలనలో రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తోందని తెలిపారు. ప్రతి పేదవాడికి అండగా నిలిచే విధంగా ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు.

రాష్ట్రం అప్పుల బాదుడులో ఉన్నప్పటికీ, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాదిలోనే 57,626 ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో పది లక్షల రూపాయల వరకూ ఉచిత వైద్యం అందిస్తున్నామని పేర్కొన్నారు. వచ్చే ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభిస్తామని వెల్లడించారు. దేశ చరిత్రలోనే తొలిసారి సన్న బియ్యానికి 500 రూపాయల బోనస్ అందించిన ప్రభుత్వం తమదేనని తెలిపారు.

గత ప్రభుత్వ పాలనలో ఎన్నో అక్రమాలు జరిగాయని, వాటిని సరిచేస్తూ అప్పులను తీర్చుతున్నామని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. మళ్లీ అధికారంలోకి వస్తామంటూ కలలు కంటున్నారని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై మండిపడ్డారు. రామచంద్రాపురం గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టినట్టు మంత్రి వెల్లడించారు. ఇంకా మిగిలిన అర్హులందరికీ ఇళ్ల మంజూరుకు సంబంధించి అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. ఫారెస్ట్ , ప్రైవేట్ భూముల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మాజీ ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టుపై అలసత్వం వహించిందని విమర్శించిన పొంగులేటి, ప్రస్తుత ప్రభుత్వం ఆ పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లిందని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే చెరువులు నిండుగా ఉండేలా నీటి సరఫరా నిరంతరంగా ఉంటుందని, రైతులకు సాగునీటి కోసం ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలు గమనించి, భవిష్యత్తులో జరిగే ఏ ఎన్నికల్లోనైనా ఇందిరమ్మ ప్రభుత్వానికి మద్దతు తెలియజేయాలని మంత్రి పొంగులేటి ప్రజలను కోరారు.

# బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్‌పై సెలబ్రిటీల స్పందన

- **స్పందించిన విజయ్ దేవరకొండ, రానా టీంలు, ప్రకాశ్‌రాజ్**

**బలగం టీవి, హైదరాబాద్**

బెట్టింగ్ యాప్స ప్రమోషన్ చేస్తున్నారనే కారణంతో పలువురు వెండితెర, బుల్లితెర నటీనటులపై పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే సినీనటులు విజయ్ దేవరకొండ, దగ్గుబాటి రానా టీంలు, ప్రకాష్ రాజ్ స్పందించారు. విజయ్ దేవరకొండ పేరు కూడా రావడం, కేసు నమోదైన నేపథ్యంలో ఆయన టీమ్ వివరణ ఇచ్చింది. కేవలం స్కిల్ బేస్డ్ గేమ్స్‌కు మాత్రమే ఆయన ప్రచారం నిర్వహించారని స్పష్టం చేసింది. ఆ కంపెనీ చట్ట ప్రకారమే నిర్వహిస్తున్నట్లు తెలిపింది. "అడ్డంగా బుక్ అయిన విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి" 'విజయ్ దేవరకొండ స్కిల్ బేస్డ్ గేమ్స్‌కు మాత్రమే ప్రచారం నిర్వహించారు. ఆ కంపెనీలను చట్ట ప్రకారమే నిర్వహిస్తున్నారు. ఆన్‌లైన్ స్కిల్ గేమ్స్ అనుమతి ఉన్న ప్రాంతాలకు మాత్రమే విజయ్ ప్రచారకర్తగా వ్యవహరించారు. ఆయన ఏ ప్రకటన చేసినా, కంపెనీకి ప్రచారకర్తగా ఉన్నా.. సదరు సంస్థ న్యాయపరంగా వ్యవహరిస్తున్నారా? లేదా అన్నది విజయ్ టీమ్ క్షుణ్నంగా పరిశీలిస్తుంది. ఆ కంపెనీ లేదా ఉత్పత్తి చట్టప్రకారం అనుమతి ఉందని తెలిసిన తర్వాతే విజయ్ దానికి ప్రచార కర్తగా ఉంటారు' అని విజయ్ టీమ్ తెలిపింది. అంతేగాక, అలాంటి అన్ని అనుమతులు ఉన్న ఏ23 అనే సంస్థకు బ్రాండ్‌కు విజయ్ అంబాసిడర్‌గా పనిచేశారు. రమ్మీ స్కిల్ బేస్డ్ గేమ్ అని గతంలో పలుమార్లు సుప్రీంకోర్టు కూడా తెలియజేసిందన్నారు. ఏ23అనే కంపెనీతో విజయ్ తో ఒప్పందం గత ఏడాదే ముగిసింది. ఇప్పుడు ఆ సంస్థతో విజయ్ కి ఎలాంటి సంబంధం లేదన్నారు. విజయ్ దేవరకొండ విషయంలో పలు మాధ్యమాల్లో ప్రసారమవుతున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదన్నార. నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న ఏ సంస్థకూ ఆయన ప్రచారకర్తగా వ్యవహరించడం లేదు అని విజయ్ దేవరకొండ టీమ్ స్పష్టం చేసింది.

బెట్టింగ్ వ్యవహారంపై రానా దగ్గుబాటి టీమ్ కూడ స్పందించింది. స్కిల్ బేస్డ్ గేమ్‌లకు మాత్రమే నటుడు రానా దగ్గుబాటి అంబాసిడర్?గా వ్యవహరించారంటూ ఆయన టీమ్ పేర్కొంది. బెట్టింగ్ యాప్ ప్రమోషన్ వ్యవహారంలో రానా పేరు కూడా చేర్చడంతో ఆయన టీమ్ వివరణ ఇచ్చింది. రానా చేసిన ప్రకటన గడువు 2017లోనే ముగిసినట్లు ప్రకటించింది. "అద్భుత రాజయోగాలతో ఏనుగు కుంభస్థలాన్ని బద్దలు కొట్టే రాశులివే!" 'రానా స్కిల్ బేస్డ్ గేమ్ యాప్‌నకు మాత్రమే ప్రచారకర్తగా వ్యవహరించారు. అది కూడా కొన్ని ప్రాంతాల వరకే టెలికాస్ట్ అయ్యింది. చట్టబద్ధంగా అనుమతించిన గేమ్?లకే రానా ఆమోదం తెలిపారు. ఏవైనా ఒప్పందాలు చేసుకునే ముందు రానా దగ్గుబాటి లీగల్ టీమ్ ఆ సంస్థకు సంబంధించిన అన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలిస్తుంది. చట్టపరమైన సమీక్ష చేసిన తర్వాతే, రానా ఆ ప్లాట్‌ఫామ్‌కు ప్రచారం చేయడానికి అంగీకరించారు. జూదానికి వ్యతిరేకంగా భారతదేశ అత్యున్నత సుప్రీంకోర్టు ఈ ఆన్‌లైన్ గేమ్‌లను గుర్తించింది. ఈ గేమ్‌లు అవకాశం మీద కాకుండా స్కిల్ మీద ఆధారపడి ఉన్నాయని, అందుకు చట్టబద్ధంగా అనుమతించినట్లు కోర్టు సైతం తీర్పు ఇచ్చింది. నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న ఏ సంస్థకూ ఆయన అంబాసిడర్?గా వ్యవహరించడం లేదు" – రానా దగ్గుబాటి టీమ స్పష్టం చేసింది.

బెట్టింగ్ యాప్ ప్రమోషన్ వ్యవహారంపై సీనియర్ నటుడు ప్రకాశ్ రాజ్ స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా 'ఎక్స్'లో వీడియోను విడుదల చేశారు. ప్రస్తుతం తాను ఓ గ్రామానికి షఉటింగ్ కోసం వచ్చానన్నారు. ఆన్‌లైన్ గేమింగ్ యాప్ కేసులు, తాను చేసిన యాడ్ గురించి తనకు ఇప్పుడే తెలిసిందన్నారు. అందరినీ ప్రశ్నించే తాను సమాధానం చెప్పాలి కదా.. అలాంటి ప్రకటనలు ఎలా చేస్తారని అందరూ తనను ప్రశ్నిస్తున్నారన్నారు. 2016లో ఆ యాడ్ తన వద్దకు వచ్చిందని.. ఆ యాడ్ చేసిన మాట వాస్తవమేనన్నారు. ఆ యాడ్ చేయడం తప్పని కొద్దినెలల్లోనే తెలుసుకున్నానన్నారు. ఏడాది కోసం అగ్రిమెంట్ అయ్యింది కాబట్టి వెంటనే ఆపాలని ఆ కంపెనీకి చెప్పలేకపోయానని.. 2017లో అగ్రిమెంట్ పొడిగిస్తామంటే.. ఆ యాడ్‌ను ప్రసారం చేయొద్దని కోరానన్నారు. ఆ తర్వాత మళ్లీ ఏ గేమింగ్ యాప్‌లకు యాడ్స్ చేయలేదన్నారు. 2021లో ఆ కంపెనీ ఇంకో కంపెనీకి అమ్మివేశారని.. ఏదో సోషల్ మీడియాలో తాను చేసిన ప్రకటన వాడారని.. అది తెలిసి లీగల్ నోటీసులు పంపానన్నారు. ఆ ప్రకటన తొలగించాలని వాట్సాప్ ద్వారా సంప్రదిస్తే.. వెంటనే నిలిపివేశారన్నారు. ఆ యాడ్ మళ్లీ ఇప్పుడు లీక్ అయ్యిందని.. అందుకే స్పందిస్తున్నానన్నారు. ఇప్పటి వరకు పోలీసుల నుంచి ఎలాంటి సందేశం రాలేదన్న ప్రకాశ్ రాజ్.. ఈ విషయంలో పోలీసులకు వివరణ ఇస్తానన్నారు. తొమ్మిదేళ్ల కింద యాడ్ చేస్తున్నానని.. ఏడాది కాంట్రాక్ట్ కోసం పని చేసిన మాట వాస్తవమేనని.. ఈ విషయంలో ప్రజలకు సమాధానం ఇస్తున్నానన్నారు. అందరికీ ఒకటే విషయం చెప్పాలనుకుంటున్నానని.. గేమింగ్ యాప్‌లు ఓ వ్యసనమని.. యువత వాటికి దూరంగా ఉండాలంటూ ప్రకాశ్ రాజ్ పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా.. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ వ్యవహారంలో ప్రకాశ్ రాజ్ సహా పలువురు టాలీవుడ్ ప్రముఖులపై పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే టాలీవుడ్ నటుడు విజయ్ దేవరకొండ టీమ్ సైతం స్పందించింది. చట్ట ప్రకారమే ఓ యాప్‌కి ప్రచారం చేసినట్లు తెలిపారు.



# రూ.1071.48 కోట్ల అంచనాలతో వరంగల్ బల్దియా బడ్జెట్

**బలగం టీవి, హైదరాబాద్**

వరంగల్ మహా నగర పాలక సంస్థకు సంబంధించిన 2025–2026 సం.రానికి రూ.1071.48 కోట్ల అంచనాలతో మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన గురువారం పాలక వర్గం ఆమోదించింది. బల్దియా అకౌంట్స్ అధికారి బడ్జెట్ అంచనాలను వెల్లడించగా మెజారిటి సభ్యులు అంగీకారం తెలపడంతో పాలక వర్గం బడ్జెట్ ను ఆమోదించింది. రూ.1071.48 కోట్ల అంచనాలతో బడ్జెట్ రూపొందించారు. ఇందులో రూ.337 కోట్ల 38 లక్షలు సాధారణ పన్నుల ద్వారా, రూ.728 కోట్ల 10 లక్షలు వివిధ గ్రాంట్ల ద్వారా, రూ 600 కోట్లు డీపాజిట్లు, అడ్వాన్సుల ద్వారా సమకూరుతుందని అంచనా వేశారు. రాష్ట దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పరకాల శాసనసభ్యులు రేవురి ప్రకాష్ రెడ్డి , వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు, హన్మకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య , జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే, డెప్యూటీ మేయర్ రిజ్వాన శమిమ్ మసూద్, కార్పొరేటర్లు, బల్దియా వింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెట్రో రైళ్లపై బెట్టింగ్ యాప్‌ల ప్రకటనలపై స్పందించిన ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

**బలగం టీవి, హైదరాబాద్**

కొన్ని మెట్రో రైళ్లపై బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన వాణిజ్య ప్రకటనలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ప్రజలను తప్పుదోవ పట్టించే ఇలాంటి ప్రకటలను వెంటనే తొలగించాలని ఎల్ అండ్ టీ, సంబంధిత అడ్వర్టైజ్‌మెంట్ ఏజెన్సీలను ఆదేశించామని మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. ఈరోజు మెట్రో సేవల అనంతరం ఈ ప్రకటనలను అన్నింటినీ తొలగిస్తామని స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన అంశం చర్చనీయాంశంగా మారింది. బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన నటీనటులకు పోలీసులు నోటీసులు జారీ చేస్తున్నారు. ఇప్పటికే పలువురు యూట్యూబర్లపై కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలో మెట్రో రైళ్లపై బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన ప్రకటనలు ఉండటాన్ని పలువురు నెటిజన్లు ప్రశ్నించారు. దాంతో, మెట్రో రైళ్ల మీద ఉన్న ప్రకటనలపై ఎన్వీఎస్ రెడ్డి స్పందించారు.



# పది పరీక్షలకు అన్ని ఏర్పాట్లు సర్వం సిద్ధం

**విద్యార్థిని విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలి**

**విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు**

**ఎంఈఓ శ్రావణ్ కుమార్**

**బలగం టీవీ , బోయినిపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలో శుక్రవారం నుండి పదో తరగతి పరీక్షల సందర్భంగా అన్ని ఏర్పాటు చేసినట్లు ఎం.ఈ.ఓ శ్రావణ్ కుమార్ తెలిపారు. ఎం.ఈ.ఓ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ: మండలంలో మొత్తం 249 విద్యార్థులు పరీక్షలు రాయనుండగా విలాసాగర్ లో 83 మంది విద్యార్థులు, బోయినిపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రంలో 166 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. విలాసాగర్ పరీక్ష కేంద్రంలో ఎనిమిది మంది ఇన్విజిలెటర్లు, బోయినిపల్లి పరీక్ష కేంద్రంలో 12 మంది ఇన్విజిలెటర్లు నియమించినట్లు తెలిపారు. మండలంలోని తొమ్మిది ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా గాంధీ విద్యాలయం, ఒక ప్రైవేట్ పాఠశాల, ఆదర్శ పాఠశాలతో కలిపి మొత్తం 249 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు.పరీక్ష కేంద్రాల్లో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. విద్యార్థులకు తరగతిలో ఫ్యాన్లు, వెలుతురు కోసం ట్యూబ్ లైట్స్, తాగునీటి సౌకర్యం, ఆరోగ్య సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. బోయినిపల్లిలో మూడు సీసీ కెమెరాలు విలాసాగర్ లో ఒక సీసీ కెమెరాను ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని తెలిపారు.